

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 24 ఫిబ్రవరి 2025 | 9 పేజీలు


# ఒంటికి రెంటికి అవస్థలే..!!

- మూత్రశాలలు లేక ఇబ్బందులు
- నిర్మించీ... నిరుపయోగంగా వదిలేశారు..
- మూత్రశాలల తాళాలు తీసేది ఎన్నడో....?




**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాల సముదాయంలో మూత్రశాలలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాలు ఒకే చోట ఉండడం వలన వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వందల సంఖ్యలో ప్రజలు పనుల నిమిత్తం గంటల తరబడి అక్కడే నిరీక్షించి ఉంటారు. మూత్రశాలలు మరుగుదొడ్లు లేక కార్యాలయాలకు వచ్చేవాళ్లు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

### - 10 సంవత్సరాల నుండి...

దాదాపు పది సంవత్సరాల క్రితం తాహసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నిర్మించారు. కానీ కార్యాలయాలకు వచ్చే ప్రజల కోసం మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించడంలో అధికారులు ఆలోచన చేయలేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కార్యాలయాలకు వచ్చే మహిళలు మలమూత్ర విసర్జన చేయడానికి మూత్రశాలలు మరుగుదొడ్లు లేక చాలా (మిగతా 2లో)

పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును

# ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ కేంద్రంలో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసలిటేషన్ సెంటర్ ఈనెల 24 వరకు ఓటు వేయాలని సూచించారు. వోటింగ్ పూర్తి ఐయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను డీఆర్డీఓ, నోడల్ ఆఫీసర్ శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ డీడీ శ్రీనివాసరావు, యాదగిరి, ఇతర అధికారులు ఉన్నారు.ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. అధికారులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.



# జగిత్యాలలో దారుణం

**- ఆస్తి కోసం అన్నను చంపిన ఇద్దరు చెల్లెల్లు**



**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడలో ఆదివారం దారుణం జరిగింది.ఆస్థి తగదాలతో అన్నపై ఇద్దరు చెల్లెల్లు దాడి చేసి హత్య చేశారు. జంగిలి శ్రీనివాస్ (50) పై అతని ఇద్దరు చెల్లెళ్ళు శారదా,వరలక్ష్మి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాలైన శ్రీనివాస్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పట్టణ పోలీసులు (మిగతా 2లో)

ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడానికి

# బిఆర్ఎస్,బిజెపి ఏకమయ్యాయి

**- రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య, చొప్పదండి**

కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా చొప్పదండి మండల కేంద్రంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన (మిగతా 2లో)



ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు

# నిర్విరామంగా కృషి చేయాలి

- గురుకులాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- గురుకులం లో మంజూరు చేసిన మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో రాత్రి బస చేసి, పిల్లలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**సూర్య మంథని**

ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రాత్రి కలెక్టర్ శ్రీ హర్ష మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల & కళాశాల (బాలురు)లో రాత్రి బస నిర్వహించారు. గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ (ముఖాముఖి) ఇంటరాక్ట్ అయ్యారు. గురుకులంలో అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం గురించి, విద్యార్థుల విజయం కోసం తయారు చేసినటువంటి పరీక్ష ప్రణాళిక విధానాన్ని తెలుసుకొని, విద్యార్థులకు పరీక్షలకు(మిగతా 2లో)

## సంత్ గాడ్గే బాబాకు
# రజక, బీసీ సాధికారిత సంఘం నేతల నివాళి

**సూర్య వేములవాడ**

స్వచ్ఛ భారత్ పితామహులు శ్రీ సంత్ గాడ్గే బాబా 149వ జయంతి వేడుకలను రూరల్ మండల రజక సంఘం నాయకులు బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాబీసీ సాధికారిత సంఘం నేతలు, రజక సంఘం నేతలు పలు వురు సంత్ బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ స్ఫూర్తికి మూలపురుషుడు సంత్ బాబాగారని, ఆయన 149 వ జయంతి జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. మహారాష్ట్రలో ఒక రజక కుటుంబంలో జన్మించి, జీవితాంతం చీపురుతో వీధుల్లోని రోడ్లను ఊడ్చి పరిశుభ్రం చేసేవారని,29 ఏళ్ల వయసులోనే భార్య,పిల్లలకు దూరమై చనిపోయేంత వరకు రోడ్లను శుభ్రపరుస్తూ పరిశుభ్రత గురించి ప్రచారం చేసిని గొప్ప వ్యక్తి అని, అంటరాని తనం గురించి అలుపెరగని పోరాటం చేశారని కొండ దేవయ్య అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు



పోలాస నరేందర్ మాట్లాడుతూ సంత్ బాబా గారు మానవ సేవే మాధవ సేవ అని,ప్రతివాడికీ అన్నం,నీరు,దుస్తులు, గూడు,నీడ,కల్పించడం రోగులపట్ల శ్రద్ధ, నిరు పేద పిల్లలకు చదువు, జంతువుల మీద ,పక్షుల మీద ప్రేమ,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సంత్ బాబా సుత్రాలని పోలాస నరేందర్ అన్నారు. కుష్టు రోగులకు సేవ చేశాడని, మూడ నమ్మకాలు ఎదిరించి పోరాదా డని,ఆదే ఆయన నమ్మిన ధర్మం, లక్ష్యం, ధ్యేయం అన్నారు. సంత్ బాబా రజక కులంలో పుట్టడం మా జాతికే గర్వకారణమని, సంత్ బాబా విద్యను అభ్యసించకున్నప్పటికి,బడుగు వర్గాల పిల్లలు చదువుకొరకు తపన పడ్డాడని బీసీ సాధికారిత సంఘం వేములవాడ రూరల్ మండల అధ్యక్షు లు, రజక సంఘం నేత లింగంపల్లి దేవయ్య అన్నారు. బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చేంద్దాలంటే చదువు ఒక్కటే మార్గమని బావించి, కొన్ని పాఠశాలలు కట్టించాడని దేవయ్య అన్నారు. సంత్ బాబా సంఘ సంస్కర్త అని,అంటరాని తనంపై పోరాడిన వ్యక్తి అని,సమాజ సేవకుడని, ఆయన జీవిత చరిత్ర పాఠ్యాంశంలో చేర్చాలని, ఆయనకు భారత రత్న పురస్కారం ఇవ్వాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను లింగంపల్లి దేవయ్య కోరారు. వేములవాడ పట్టణ బీసీ సాధికారిత సంఘం యువత కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎట్టము సాయి కృష్ణను నియమిస్తూ నియామక పత్రాన్ని బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ ప్రకటించి, నియామక పత్రాన్ని అందజేయగా, రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య సన్మానించారు. ఈ కార్యక్రమం లో మెరుగు జల జిల్లా మహిళ ప్రధాన కార్య దర్శి, చింతలకోటి రామస్వామి,ముద్దాం తిరుపతి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి,ఆర్ది తిరుపతి అర్బన్ రజక సంఘం అధ్యక్షులు, కాసర్ల శ్రీని వాస్ రూరల్ మండల రజక సంఘం కోశాధి కారి, మండల రజక సంఘం కార్యవర్గ సభ్యులు లింగంపల్లి రాజయ్య,అంజయ్య,మల్లేశం మల్లవ్వ, సురవ్వలతో పాటుగా బీసీ నేతలు కుంభం రవి, బుర్గుపెల్లి రామస్వామి, అన్నారపు ఇస్త్రారీ, బురు గుగడ్డ శ్రీనివాస్, చందనం సత్యనారాయణ, ఉయ్యాల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, విజ్ఞాన సారస్వతాలకు హన్మాజీపేట కాణాచి
## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వములవాడ**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన సందేశాన్ని తెలిపారు.హన్మాజీపేట గ్రామము విద్యా,విజ్ఞాన సారస్వతాలకు కాణా చిగా పరిడవిల్లుతున్నదని అన్నారు. జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత, కవివరేన్యులు ఆచార్య సింగిరెడ్డి నారాయణ రెడ్డి విద్యనభ్యసించిన హన్మాజీపేట ఉన్నత పాఠశాల ప్రారంభించబడి 75 సంవత్సరాలు అయిన సంధర్భమును పురస్క రించుకొని పాఠశాల వజ్రోత్సవములు జరుపుట మిక్కిలి ముదావహము అని తెలిపారు. ఈ వేడుకల నిర్వహణలో పాలుపంచుకున్న గ్రామ స్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ పాఠశాలలో చదివి మన రాష్ట్రంతో పాటు దేశ విదేశాల స్థాయిలో కీర్తి ప్రతిష్టలు సాధించిన వారందరికీ, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హన్మాజీపేట పాఠశాలలో హన్మాజీపేట గ్రామమువారే కాక, చుట్టుపక్కల గ్రామాల వారు సైతము అనేకులు విద్యనభ్యసించారని గుర్తు చేశారు. గత ఏడున్నర దశాబ్దాల కాలములో ఈ పాఠశాలలో చదివిన వారెందరో ఉన్నత స్థానాలను అధిరోహించారన్నారు.పాఠశాలలో విద్యా సేద్యం అప్రతిహతంగా, నిరంతరముగా సాగుతూనే ఉందని, పాఠశాల వజ్రోత్సవములు విజయవంతముగా జరగాలని ఆకాంక్షించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య బోయినపల్లి**

కలిసి ఒకచోట చదువుకొని... విద్యాభ్యాసం పూర్తి చేసుకొని 20 సంవత్సరాల తర్వాత ఆ విద్యార్థులు అందరూ ఒక చోటు కలుసుకొని గత





జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.బోయినపల్లి మండలం విలాసాగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సవం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఒక చోట చేరుకున్నారు. ఈ సంధర్భంగా వారికి చదువు చెప్పిన గురువులను సన్మానించారు. మిత్రులం దరూ గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందాన్ని ఆస్వాదిస్తునాను. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని ఇంటింటికి విస్తృత ప్రచారం

**సూర్య బోయినపల్లి**

మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టబద్రుల అభ్యర్థి హరికృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలని బిసి మండల నాయకులు కట్ట గోవర్ధన్ గౌడ్ కోరారు. సమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి హరికృష్ణ అని 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టబద్రులకు సరైన న్యాయం



చేయాలని ఉద్దేశంతో ఈ ఎన్ని కల బరిలో నిల్చారని నిరుద్యో గుల సమస్యలపై స్పష్టత అవగా హన ఉన్న వ్యక్తిగా 10 లక్షల మంది స్టూడెంట్స్‌తో అనుబం ధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావడానికి కృషి చేసిన వ్యక్తిగా ప్రసన్న హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా అధ్యక్షులుగా చింతకుంట సాగర్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మోకిల్ విజయేం దర్ ఆధ్వర్యంలో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా చింతకుంట సాగర్, ప్రధాన కార్యదర్శిగా తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా లింగాల రాజయ్య,ఆదివారం రోజున నియమించడం జరిగింది వీరిని అసెంబ్లీ కన్వీనర్ మర్త సత్తయ్య ఘనంగా సన్మానించారు నియమకానికి కృషిచేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజ య్ కుమార్, రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ అసెంబ్లీ ఇంచార్జ్ చిన్నమనేని వికాస్ రావు లకు నూతన అధ్యక్షుడు సాగర్ గారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు హన్మయ్య చారి, శిరిడి మల్లేశం, చింత కుంట గంగాధర్, ముత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నగర సంకీర్తన విజయవంతం చేయాలి
### - శివ దీక్ష సేవా సమితి అధ్యక్షులు చేపూరి రవీందర్

**సూర్య వేములవాడ**



రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఫిబ్రవరి 24వ తేదీన స్థానిక భీమేశ్వర ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండాశివ సంకీర్తన నిర్వహించనున్నట్లు శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు చేపూ రి రవీందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా శివదీక్ష స్వాములు, పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, అధ్యక్షులు చేపూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి సామ వీర రమణయ్య, కోశాధికారి రాపల్లి శ్రీధర్ సత్రం నిర్వహణ అది కారి గుంటి కనకయ్య ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ పట్టభద్రులకు కొండంత అండ..
### - అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య బోయినిపల్లి**




మండలంలో కరీంనగర్ జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్‌ఫోర్స్ నరేం దర్ రెడ్డి ని గెలిపించటం కోసం పట్ట భద్రుల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఎలాంటి రాజకీయ పదవులు లేకున్నా స్వచ్ఛంద సంస్థలు నెలకొల్పి అనేక సేవా కార్యక్రమాల ను కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రంథాలయాల పునరుద్ధరణ, జరగాలన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న నరేందర్ రెడ్డిని గెలిపించా లని అన్నారు. ఉత్తర తెలంగాణకు పట్టుకొమ్మలైన ఈ నాలుగు జిల్లాల్లో నిరుద్యోగ సమస్య నిర్మూలించాలంటే నరేందర్ రెడ్డికి గెలిపించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమణా రెడ్డి,మార్కెట్ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య, మహిపాల్ రెడ్డి దళిత సంఘాల సీనియర్ నాయకులు బోలుమల్ల సదానందం, దామెర సత్యం, దండి రవీందర్, ఇతర పట్టభద్రు లు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి ప్రచార జోరు

**సూర్య చందుర్తి**



ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు కల్పించాలని ఆదివారం రోజున మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఇంటికి వెళ్లి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు కల్పించి ప్రతిపక్షంలో గొంతుక వినిపిం చేలా చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య ఓ బి సి మండల ప్రధాన కార్యదర్శి శిరిడి మల్లేశం, సీనియర్ నాయకులు చిలు ముల హన్మయ చారి,లింగాల రాజయ్య పాల్గొన్నారు.

# పొలాస వ్యవసాయ కళాశాలలో క్రీడలు

## - పోటీలను ప్రారంభించిన రిజిస్టర్ డా. విద్యాసాగర్

**సూర్య జగిత్యాల**

క్రీడలు యూనివర్సిటీ ఉద్యోగులలో శారీరక, మానసిక ఉల్లాసానికి దోహాధపడతాయని రిజిస్టర్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్ విద్యాసాగర్ అన్నారు. ఆదివారం పొలాస వ్యవసాయ కళాశాలలో యూనివర్సిటీ స్థాయి బోధనేతర సిబ్బంది మూడు రోజుల పాటు నిర్వహించే క్రీడలను రిజిస్టర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా డా. విద్యా సాగర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది క్రీడలకు జగిత్యాల లోని పొలాస వ్యవసాయ కళాశాల వేదిక కావడం ఎంతో సంతోషకరమన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలు ఉద్యోగులలో స్నేహపూరిత వాతావరానాన్ని కల్పిస్తుందన్నారు. ఒక్కో జోన్ లో 35 చొప్పున 175 మంది భోదనేతర సిబ్బంది, ఉద్యోగులు ఈ పోటిల్లో పాల్గొంటున్నారని అన్నారు. స్థానిక నార్తన్ తెలంగాణ జోన్ (జగిత్యాల), రాజేంద్రనగర్ జోన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ జోన్, సెంట్రల్ తెలంగాణ జోన్



(వరంగల్ ), సౌతన్ తెలంగాణ జోన్ (పాలెం) జట్లు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ టోర్నీ లో క్రికెట్, వాలిబాల్, టేబుల్ టెన్నిస్, రన్నింగ్, జావలిన్, క్యారమ్స్, షటిల్, బాల్ బ్యాట్మెంటిన్ లలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడాలతో ఉద్యోగుల మధ్యలో మంచి సంబంధాలు ఎర్పడి ఎందరికో ప్రయోజనం జరిగితుందన్నారు. ఈ పోటీలకు వేధికైనా జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాల డీన్, సిబ్బంది క్రిడల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు ఎంతో అభినందనీయమన్నారు. ఈ టోర్నీలో పాల్గొనే ఉద్యోగ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని డా. విద్యా సాగర్ కోరారు. ఈ కార్యక్రమం లో అసోసియేట్ డీన్ డాక్టర్. భారతి నారాయణ బట్, పరిశోధనా స్థానం ఏడిఆర్ డాక్టర్. డి. శ్రీలత, పరిశీలికులు డాక్టర్. జె. సురేష్, యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, ఉపాధ్యక్షులు పి. మహేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ జహంగీర్, జాయింట్ సెక్రటరీ జయరాం, కళాశాల ఓఎస్ఏ డాక్టర్. ఎన్. మహేష్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.వెంకట గణేష్ పాల్గొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా బోధ నేతర సిబ్బంది వివిధ డ్రెస్ కోడ్ లలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించి వ్యవసాయ గీతాల్పన, జ్యోతి ప్రజ్వలన, క్రీడా స్పూర్తిని నింపేందుకు ప్రతిజ్ఞ నిర్వహించారు. తర్వాతి కార్యక్రమంలో వాలీబాల్, క్రీడా పోటీలను నిర్వహించి రిజిస్టర్ ప్రత్యేక అభినందనలను క్రీడాకారులకు తెలియజేశారు. తర్వాత కార్యక్రమంలో రిజిస్టర్ వ్యవసాయ కళాశాల బాలుర వసతి గృహం సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలపై అవగాహనా ఉన్న అభ్యర్థి నరేందర్ రెడ్డి

## - జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రచారం

**సూర్య జగిత్యాల**

గత కొన్నేళ్లుగా విద్యా సంస్థలు నడుపుతున్న అనుభవమున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి విద్యా, ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై అవగాహనా ఉన్నదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కె ఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో జీవన్ రెడ్డి ఆదివారం గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అభ్యర్థులలో అందరి కంటే అర్హత కలిగిన వ్యక్తి విద్య వేత్త నరేందర్ రెడ్డి అనీ చెప్పారు. ఇప్పుడు చాలా మంది పిల్లలు అల్ఫోర్స్ కాలేజీలో చదివిన వారేనని వేల మంది స్టూడెంట్స్, పేరెంట్స్ కు



నరేందర్ రెడ్డి సూపరిచితుడెనని తెలిపారు. మీ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు చెప్పి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్ట భద్రులను జీవన్ రెడ్డి కోరారు. వూట్కూరి నరేందర్ రెడ్డి మన జగిత్యాల జిల్లాకు చెందిన వారని ఆయనకు ఈ నెల 27న జరిగే పోలింగులో మొదటి ప్రాధాన్యత ఓటు వేసిభారీ మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని గ్రాడ్యుయేట్లను జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఓటర్లను కలిసి నరేందర్ రెడ్డీకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరు తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పుప్పాల అశోక్, గాజుల రాజేందర్, రేపల్లె హరి కృష్ణ, సంత గౌతమ్ రెడ్డి, ఎలిగేటి నర్సయ్య, పరీక్షిత్ రెడ్డి, అల్లాల రమేష్ రావు, ఎర్ర నర్సయ్య, భీరం రాజేష్, స్వామిరెడ్డి, లైశెట్టి విజయ్, జేడి, గంగాధర్, మానపురి మహేష్, తాండ్ర సురేందర్, ఎన్నం మధుకర్ రెడ్డి, నక్క జీవన్, గిరిధర్, ఆడెపు రాజేష్, మున్నా, పెండెం మహేందర్, బొల్లి శేఖర్, చిట్ల అంజన్న, పిప్పరి అనిత, హనుమండ్ల జయ శ్రీ, నాగిరెడ్డి రజిత, సింగారావు, ముద్దమళ్ళ ప్రభాకర్, కొండ్ర జగన్, తదితరులు పాల్గొన్నారు.

### దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి

**సూర్య జగిత్యాల అర్బన్**



దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని డిహెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాలలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మోనుగురి హన్మంత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత మహిళలపై ఎన్నో దాడులు అఘాయిత్యాలు, దౌర్జన్యాలు, జరిగినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. నిర్వీర్యం అయి పోతున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. జేఏసి నాయకులు పేట భాస్కర్, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితుల కోసం కేటాయించిన అంబేద్కర్ ఓవర్సీస్ నిధిని మెరిట్ వైస్ గా విదేశీ విద్య కోసం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర హక్కుల దినోత్సవం అవకతవకలు జరగకుండా పటిష్ట పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి ముక్రమ్, జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి రామిండ్ల రాంబాబు, జిల్లా కోశాధికారి చిట్యాల లక్ష్మణ్, శనిగారపు ప్రవీణ్, వెన్న మహేష్, నాయకులు కొండ రాజయ్య, బొమ్మెన పురుషోత్తం, ఆత్మకూరి రాజేశం, అంతడుపుల స్వామి, జ్యోతి, మొగిలి సాగర్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గంగాదేవి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల రేగుంట వంతెన సమీపంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహాయంతో గంగాదేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పండితులు రమేష్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతలను శాలువాలతో సన్మానించి అందరికీ



స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, యువకులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**- కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి**

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో ఆదివారం బిజెపి పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, భాజాపా మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతిల ఆద్వర్యంలో ఓటర్లను అభ్యర్థించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ గా చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాద్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య లను తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని మరింత అభివృద్ధి చేయడానికి బరపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోట గంగారెడ్డి, అల్లకొండ నవీన్ గౌడ్, కాసోజీ ప్రతాప్, గాంధారి శ్రీనివాస్, గుగ్గిళ్ళ నూతన్, రాజేష్, మహేష్, సాయి తదితరులు ఉన్నారు.

### కలెక్టరేట్ పరిపాలనాధికారిగా హాఖీం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల కలెక్టరేట్ పరిపాలనాధికారిగా ఎలక్షన్ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న షాధాబ్ హాఖీం శనివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పాలనాధికారిగా కొనసాగిన హన్మంత రావు మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. 2023 ఆగష్టు 10 న బాధ్యతలు చేపట్టిన ఆయన హయాంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల జరిగాయి. కాగా పరి పాలనలో ఆయన విఫల మయ్యారని ఆరోపణలు వినిపించాయి. మరుగు దొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా యని, ఇన్ వార్డు సెక్షన్‌ను నిబంధనలకు విరుద్ధంగా తన ఆదీనంలో పెట్టుకున్నట్టు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో "సూర్య" దిన పత్రికలో వరుస కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఆయన బదిలీ కావడం, ఎన్నికల సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న షాధాబ్ హాఖీంను కలెక్టరేట్ ఏవోగా నియమించడం జిల్లాలో చర్చానీయంశంగా మారింది. కొత్త ఏవో హయాంలో పరిపాలన సజావుగా సాగుతుందని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### క్రీడలు పోటీతత్వంను పెంపొందిస్తాయి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో రాయికల్-మల్లాపూర్ మండలాల వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం మాజీ సర్పంచులు నీరటీ శ్రీనివాస్, సామల్ల వేణు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, టోర్నమెంటుకు సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### వధూవరులకు ప్రభుత్వ విప్ అడ్లూరి ఆశీర్వాదం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ బాలసాని సత్యం గౌడ్-పుష్ప దంపతుల చిన్న కూతురు సింధు -ప్రవీణ్ గౌడ్ వివాహం ఆదివారం కిషన్ రావు పేట శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహాస్వామి ఆలయ ప్రాంగణంలో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల గని మరింత బాధ్యత పెంచింది

## - డైరెక్టర్ సమక్షంలో విధులలో చేరిన ఏ.ఎల్.పి జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల గని మరింత బాధ్యత పెంచిందని నూతనంగా నియమితులైన ఏపిఏ జీఎం కొలిపాక నాగేశ్వర్ రావు అన్నారు. సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు సమక్షంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ గా కొలిపాక నాగేశ్వర్ రావు పదవి బాధ్యతలను చేపట్టారు. వారికి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకం రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గనిలో పనిచేసే అధికారులు, ఉద్యోగులు సమిష్టి కృషితో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జీఎం కొలిపాక నాగేశ్వర్ రావు మాట్లాడుతూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు కొప్పుల వెంకటేశ్వరు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), ఎల్.వి.సూర్యానారాయణ(ఆపరేషన్స్), డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఏం)ల సహకారంతో అడ్రియాల ప్రాజెక్ట్ ను ముందుకు సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎంలు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ.రఘురాం, మేనేజర్ కె.జనార్ధన్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విశాల ఐక్యవేదిక ద్వారా దీర్ఘకాలిక పోరాటాలు నిర్మిద్దాం

## - సింగరేణి సంస్థను నష్టాల్లోకి నెట్టేందుకు కుట్రలు
## - ఏఐఎఫ్ టీయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ
## - కడుపులో ఉన్న బాధను కన్నీరు రూపంలో వ్యక్తపరిచిన అరుణోదయ విమలక్క

**సూర్య-గోదావరిఖని**

దేశంలో నిరుపేద ప్రజలకు స్థానం లేకుండా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు విశాల ఐక్యవేదిక ద్వారా దీర్ఘకాలిక పోరాటాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్ టీయు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ సంపద కేవలం 10 శాతం మంది ధనవంతుల చేతుల్లో మాత్రమే ఉందని, ఇప్పటికే 60 శాతం దేశ సంపదను వారు దోచుకున్నారని అన్నారు. 2014లో అదానీ గ్రూప్ ఆస్తులు రూ.51 వేల కోట్లు ఉండగా, ఇప్పుడు రూ.12 లక్షల కోట్లకు వారి ఆస్తులు చేరుకోవడం లో దాగి ఉన్న నిజాలను ప్రజలు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఇచ్చిన నివేదికల ప్రకారం భారతదేశంలో ఉన్న 10 శాతం కుబేరులు ఐదు శాతం పన్ను చెల్లిస్తే దేశంలో బాల కార్మిక వ్యవస్థనే నిర్మూలించవచ్చునని, అదానీ గ్రూప్ వారు మూడేళ్లలో సంపాదించిన ఆస్తుల్లో ఐదు శాతం పన్ను ప్రభుత్వానికి చెల్లిస్తే భారతదేశంలో ఉపాధ్యాయులందరికీ వేతనాలు చెల్లించవచ్చునని చెపుతున్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోకపోవడం లేదని ప్రశ్నించారు. కార్ల్ మార్క్స్ చెప్పిన ప్రకారం దోపిడి సమాజంలో కార్మికులను దోపిడీ చేయడం ద్వారా ఆస్తులు, సంపద సృష్టించవచ్చునని



దానికి నిజమైన ఉదాహరణ అదానీ గ్రూప్ అని అన్నారు. భారతదేశంలో 1990 తదుపరి పరిశ్రమల ఏర్పాటు అనేది లేకుండా పోయిందని, ప్రభుత్వాల మద్దతుతో ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ లక్షల కోట్లకు పడగలెత్తుతున్నారని, ప్రగతిశీల భావజాలానికి వ్యతిరేకంగా వచ్చిందే ప్రైవేటీకరణ అనే విషయాన్ని కార్మికులు గమనించాలని ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ కోరారు. దేశంలో 35 శాతం మంది ప్రజలు ఒకే గదిలో నివసిస్తున్నారని, ఇప్పటికీ 60 శాతం మంది ప్రజలకు మరుగుదొడ్లు లేవని ఇటువంటి పరిస్థితుల్లో పాలకవర్గాలు దేశం పురోభివృద్ధి చెందుతుంది అనడం హాస్యాస్పదమని అన్నారు. భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడాన్ని నిలిపివేసిన పెట్టుబడిదారులు చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసి వలస కార్మికులను సృష్టించారని, కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులను కొల్లగొట్టడం వేగవంతమైందని, కేవలం అదానీ గ్రూప్ కోసమే ఆయన పని చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సింగరేణి కాలరీస్ పై అదానీ గ్రూప్ కన్ను పడిందని, సింగరేణి బొగ్గుకు ఉన్న డిమాండ్ను తగ్గించి నష్టాల ఊబిలోకి సింగరేణిని నెట్టే కుట్రలు జరుగుతున్నాయని వాటిని తిప్పి కొట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందుగా ప్రారంభ ఉపన్యాసం చేసిన అరుణోదయ విమలక్క మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని విప్లవ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించి ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. విప్లవమే లక్ష్యంగా ఉన్నవాళ్లు ఒకటి కావాలి అంటూ కడుపులో బాధను కన్నీరు వీ రూపంలో ఆమె వ్యక్తపరిచారు. అమరుల ఆశయాలను లక్ష్యాలను చేరుకోవడానికి బాధను దిగమింగి ముందుకు వెళ్లాలని, అంతిమ విజయం ప్రజలదేనని, ఈ బాధ్యత పౌర సమాజంపై ఉందని గుర్తు చేశారు. కౌన్సిల్ సమావేశానికి ముందుగా ఏఐఎఫ్ టీయు అధ్యక్షురాలు సామ అనసూయ జెండా ఆవిష్కరణ చేశారు. సింగరేణి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాతంగి రాయమల్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, ఏఐఎఫ్ టీయు ప్రధాన కార్యదర్శి మల్లేశం, నాయకులు పోచమల్లు, కరీం భాష, రైతు కూలీ సంఘం నాయకులు పటోళ్ల నాగిరెడ్డి, వెలుతురు సదానందం, టి.రత్నకుమార్, అరుణోదయ నాయకులు మల్సూరు, పోతుల రమేష్, పిఓడబ్ల్యు నాయకురాల్లు అరుణ, లావణ్య, వివిధ సంఘాల నాయకులు రాములు, వెంకటలక్ష్మి, యాకయ్య, రాజు తదితరులతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవార్డులు సాధించిన మంథని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు

**సూర్య మంథని**

మంథని పట్టణానికి చెందిన కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ హైదరాబాదు వారు నిర్వహించిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అవార్డులు సొంతం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న పూజశ్రీ రాష్ట్రస్థాయి మొదటి బహుమతి, ఐదో తరగతి చదువుతున్న రిషిత, ఏడవ తరగతి చదువుతున్న హాసిని, తొమ్మిదో తరగతి చదువుతున్న శ్రీహిత, పదవ తరగతి చదువుతున్న దేవన్ష్ ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, కుత్బుల్లాపూర్



ఎమ్మెల్యే వివేకానంద, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, సంస్థ డైరెక్టర్ మేరాజ్ అవార్డులు అందజేశారు. విద్యార్థులను కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

## మంత్రి శ్రీధర్ బాబు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికే డిగ్రీ అతిథి ఆధ్యాపకుల సంఘం మద్దతు

**సూర్య మంథని**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ శ్రీధర్ బాబు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్



రెడ్డి కే తమ మద్దతు ఇస్తున్నట్లు డిగ్రీ అతిథి అధ్యాపకుల సంఘం వారు తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వెట్టిచాకిరి చేస్తూ ఉన్నటువంటి డిగ్రీ అతిథి అధ్యాపకుల సేవలను గుర్తించి వారికి గౌరవ వేతనాన్ని 50 వేలకు పెంచుతున్నట్లు తమ మేనిఫెస్టోలో చేర్చి దాని మనుగడకు సహకరిస్తున్న రాష్ట్ర ఐటి మంత్రి, మంథని నియోజకవర్గ శాసన సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించ గలరని పెద్దపల్లి జిల్లా డిగ్రీ అతిథి అధ్యాపక సంఘం అధ్యక్షులు ఉడుత ముకుందం మరియు ఉపాధ్యక్షులు అమర్నాథ్ కోరడం జరిగింది. ఈ సమావేశంలో అతిథి ఆధ్యాపకులు మానస, ఫర్జానా, రజిత, కృష్ణ, శ్వేత బిందు, సహజలు పాల్గొన్నారు.

## నోబెల్ స్కూల్ విద్యార్దులకు స్టేట్ లెవెల్ పురస్కారం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

అక్షర ఫౌండేషన్ హైదరాబాద్ వారు డిసెంబర్ నెలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చేతివ్రాత పోటీలో నోబెల్ హై



స్కూల్ పెద్దకల్వల విద్యార్దులకు రాష్ట్ర స్థాయి బహుమతులు గెలు పొందారు. టాప్ పదిలో సిహెచ్ అన్విత, శ్రీనిధి, అస్మిత, సాయి రిత్విక, శన్విశ్రీ, వరుణ్య శ్రీ, వినిషలకు రాష్ట్ర స్థాయి బహుమతులు సాధించారు. భారతి విద్య పరిషత్ హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్,గ్రాఫోలోగిస్ట్ శివరం ప్రసాద్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ మోహన్ రాజా, ప్రిన్సిపాల్ ప్రణీత టీచర్ శ్రీలతలు పాల్గొన్నారు.

## కత్తెరసాల మల్లన్న పట్నాల లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని శ్రీ కత్తెరసాల మల్లన్న స్వామి దేవాలయంలో నిర్వహించిన పట్నాల మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని



మల్లన్న స్వామి వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్స్ మద్దతు ప్రసన్న హరికృష్ణకే

**సూర్య మంథని**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ (గురుదక్షిణ) మద్దతు ప్రసన్న హరికృష్ణ కేనని వ్యవస్థాపక



అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, నిజామాబాద్ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా మద్దతు ప్రసన్న హరికృష్ణ కేఅని వారు తెలిపారు, గత ఐదు నెలలుగా మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, మంథని లోనీ గురువులతో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలతో తమ మద్దతు ప్రసన్న హరికృష్ణకే ని నిర్ణయించారు, ముఖ్యంగా ప్రైవేట్ గురువులకి, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరి కృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ కుమార్ తెలిపారు. 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు టీచర్లందరూ, ప్రసన్న హరికృష్ణ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయ్ కుమార్ కోరారు.

# స్కావేంజర్‌ల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

## - జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్




**సూర్య గంభీరావుపేట**

పెండింగ్ లో ఉన్న 7నెలల స్కావేంజర్ ల జీతాలు వెంటనే చెల్లించాలని జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్ డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్ల జీతాలు రాక అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తుందని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండుసార్లు ధర్నా నిర్వహించమని డీఈఓ కు కార్మికుల సమస్యల పైన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అయినా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమ దోపిడీకి గురవుతున్నామే తప్ప కనీస వేతనాలు అమలు కావడం లేద న్నారు. ప్రతి ఒక్క కార్మికులకు నెలకు రూ. 15 వేల రూపాయలు చెల్లించాలని స్కావెంజర్లను ప్రభుత్వం నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అలాగే ప్రభుత్వ బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునీత, దేవయ్య, లచ్చవ్వ, వనిత, వెంకటేష్, దేవయ్య,మల్లయ్య, రజిత, లత, నర్సవ్వ, రాజేశ్వరి, కొమరవ్వ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంక్ సేవల సద్వినియోగం చేసుకోవాలి

## - బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి

**2సూర్య పెగడపల్లి**

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా విస్తరి స్తున్న గాయత్రి బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వి నియోగం చేసుకో వాలని చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో ఆదివారం గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 58వ శాఖను బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా 2000 సంవత్సరంలో యూనిట్ బ్యాంకు గా ప్రారంభించబడిన గాయత్రి బ్యాంకు వినియోగదారులకు పారదర్శక సత్వర సేవలందించాలనే ఉద్యేశంతో కృషిచేస్తూ, నేడు మల్టీస్టేట్ బ్యాంకుగా రూ 3062.50 కోట్ల వ్యాపారాన్ని సాధించి 7,73,258 వినియోగదారులతో తెలంగాణలోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో మొదటి స్థానముకు చేరుకొని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నూతన బ్రాంచిలను విస్తరిస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు బ్యాంకు యొక్క సేవలను వినియోగించుకోవడం ద్వారా బ్యాంకు ఉన్నతిలో పాలుపంచుకోవాలని కోరారు. గాయత్రి బ్యాంక్ జగిత్యాల యందు గత 24 సంవత్సరాలుగా పనిచేస్తూ వినియోగదారుల మన్ననలు పొందిందని పెగడపల్లి శాఖ కూడా మంచి అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్య నర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్. జనరల్ మేనేజర్ శ్రీలత, రీజినల్ మేనేజర్ బింగి తిరుపతి, బ్రాంచ్ హెడ్ సామల్ల కావ్యానంద్, ఎం సౌజన్య, ఎ.రాజిరెడ్డి, ఎ. సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి. విజయ్, జి.గంగాధర్, వి.మాధవి, ఆర్. సతీష్, ఎస్. రవి కుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అడ్వకేట్ కి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ తరపున హైకోర్టు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా మంథనికి చెందిన చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం లీగల్ అఫైర్స్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కలవచర్ల గ్రామానికి విచ్చేసిన చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ని లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ఆపదలో ఉన్న వారికి లీగల్ గా ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే స్పందించే ఆపద్బాంధవుడనీ కొనియాడారు. సింగ రేణి లాంటి ప్రముఖ సంస్థలో అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ సేవ లు అందించి సంస్థకు, మీకు మంచి పేరు రావాలని కోరారు. ఈ కార్య క్రమంలో క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, తీగల శ్రీధర్, మోహన్, భూస స్వామి, గాండ్ల మోహన్, అడ్వకేట్ బండ మాధురి, కొయ్యాడ పరుశురాం, పాలెటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ లో పలువురు అధికారులు బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఎజిఎంలు శ్రీరాంపూర్‌లో పనిచే స్తున్న సిహెచ్.మురళీధర్‌ను ఎస్టీపిపికి, కొత్తగూడెం కార్పొరేట్ ఇంటర్నల్ ఆడిట్‌లో పనిచేస్తున్న ఎరుకలి భీభత్సను శ్రీరాంపూర్‌కి, డిజిఎం కార్పొరేట్‌లో పనిచేస్తున్న ఇడుపులపాటి సుధీర్‌ను కొత్తగూడెం కార్పొరేట్‌కి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీరాంపూర్ ఇంటర్నల్ ఆడిట్‌లో పనిచేస్తున్న బి.మోహన్ బాబును కొత్తగూడెం కార్పొరేట్ ఇంటర్నల్ ఆడిట్‌కి, సామ ఉదయ్ కిరణ్ రెడ్డిని శ్రీరాంపూర్ ఇంటర్నల్ ఆడిట్‌కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ అన్నారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని శ్రీ గోదా రంగనాయక స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ శివ నాగ లింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు శివరాత్రి జాగరణ లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, జాగరణ లో భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా భజనలు సంకీర్తనలు, భరత నాట్య ప్రదర్శనలు, శివపార్వతుల కళ్యాణం, శివరాత్రి ఉపవాస భక్తులకు ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## సింగరేణి లో ప్రాజెక్ట్ ఆఫీసర్ల నియామకంపై ఎదురుచూపులు...!

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ప్రాజెక్ట్ ఆఫీసర్ల భర్తీపై అధికారులు ఎదురుచూపులు చూస్తున్నారు. గత పది రోజుల క్రితం సింగరేణి వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల లో పనిచేస్తున్న ఆఫీసర్లకు జీఎంలుగా పదోన్నతులు కల్పించారు. దీంతో ఆ పోస్టు ఖాళీగా ఉన్నాయి. ఆర్జీ ఓసీపీ-3, అడ్రియాల, మందమర్రి కేకే-5 వ గని, గోలేటి, ఆర్జీ-3 ఎస్.ఎం.ఎస్ ప్లాంట్, ఎల్లందు ఎస్.ఓ.టు.జీఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సీ&ఎండీ నునవత్ బలరాం నాయక్, నూతన డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు( ప్రాజెక్ట్లో & ప్లానింగ్)లు ఈ పోస్టులో ఎవరిని భర్తీ చేస్తారని అధికారులు వేచి చూస్తున్నారు.

## నగర సంకీర్తన విజయవంతం చేయాలి

**- శివ దీక్ష సేవా సమితి అధ్యక్షులు చేపూరి రవీందర్**

**సూర్య వేములవాడ**

రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఫిబ్రవరి 24వ తేదీన స్థానిక భీమేశ్వర ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండాశివ సంకీర్తన నిర్వహించనున్నట్లు శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు చేపూరి రవీందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

## గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**సూర్య, వీణవంక**



ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజాల సతీష్, మధుకర్, బిక్షపతి, చెపురి రాజు, రాపర్తి కొండల్, శ్రీనివాస్, శంకర్, రాపర్తి రవిలు పాల్గొన్నారు.

## విధులలో చేరిన సింగరేణి డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ విధులలో చేరారు. ఇటీవల ఇంటర్వ్యూలలో ఆయన డైరెక్టర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, తోటి డైరెక్టర్‌ల సహకారంతో సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ విధులలో చేరిన సందర్భంగా స్థానిక అధికారులు, సిబ్బంది శాలువాలతో సన్మానించి బోకేలు అందించి అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం

**- మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్**

**సూర్య జూలపల్లి**



ఈనెల 27వ తేదీన జరగబోయే మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. మండలంలోని నాగులపల్లి, చీమలపేట, తెలుకుంట, పెద్దాపూర్,జూలపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటిఇంటికి ప్రచారం నిర్వహించి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క పట్టభద్రునికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి వేణుగోపాల్ రావు, లోక జలపతి రెడ్డి, గొట్టేముక్కల రవీందర్ రెడ్డి, కందుకూరి అంజయ్య, ఆమిరిశెట్టి రాంచంద్రం, తొంటి మధుకర్, ముత్తేర్ల సమ్మయ్య, హనుమంత రెడ్డి,మంద లక్ష్మణ్, వెంకటేష్, మంద రమేష్,స్వామి, వంశీ, చొప్పరి సంతోష్, పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**

వేసవి కాలంలో పలు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్,సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలని,శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఎక్కువగా ద్రవ ఆహారం తీసుకోవాలి అని తెలిపారు.

## కిసాన్ మోర్చా అధ్యక్షులుగా చింతకుంట సాగర్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మోకిల్ విజయేం దర్ ఆధ్వర్యంలో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా చింతకుంట సాగర్, ప్రధాన కార్యదర్శిగా తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా లింగాల రాజయ్య,ఆదివారం రోజున నియమించడం జరిగింది.

# కాంగ్రెస్ బలపరిచిన నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**- ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం**

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ కన్వేక్షన్ హల్ లో అర్బన్ మండల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. దీనికిముఖ్య అతిథిగా ఏఐఐసిసి కార్యదర్శి విశ్వ నాథన్, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేముల వాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 15 నెలలుగా మనం చేసిన అభివృద్ధి పనులు పట్టభద్రుల ఎన్నికల్లో మన అభ్యర్థి నరేందర్ రెడ్డినీ గెలిపించాలని కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత తీసుకొని మండలంలో ఉన్న 800 కి పైగా ఓట్లు ఒక్కోక్కరుగా బాధ్యత తీసుకొని వాళ్ళని ప్రత్యక్షంగా కలిసి వారు కాంగ్రెస్ కి ఓటు వేయించాలని సూచించారు. ఎన్నికలను ఉదాసీనంగా తీసుకోవద్దని, ఒకసారి ఓటరు కాంగ్రెస్ ను కాదని ఓటు వేరే పార్టీకి వేస్తే ఆది మీకు రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది వస్తుందన్నారు. ఇది స్థానిక సంస్థల ఎన్నికల కొరకు రిహార్సల్ అనుకోవాలని, ఊర్లో ఉన్న పట్టబద్రులు కాంగ్రెస్ వైపు తిప్పుకొని కాంగ్రెస్ కు ఓటు వేసేలా చేసే బాధ్యత స్థానిక నాయకులదన్నారు. బీజేపీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందని, బిజెపి ఒకనాటి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి వేముల వాడకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధి, మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్య, సిరిసిల్ల చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని, ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే హిందువుల పేరు మీద రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగల చేసి చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంటే బీసీల్లో ముస్లింలు ఉన్నారని అంటున్నారని, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ తర్వాత ఈబీసీ రిజర్వేషన్లు తీసుకొచ్చారని,





ఈబీసీ రిజర్వేషన్లలో కూడా ముస్లింలు ఉంటారన్నారని, మరి ఎందుకు అనడం లేదన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలను బీసీల్లో చేర్పించా అని చెప్పారని, వాళ్లు చేస్తే ఒప్పు, మనం చేస్తే తప్పు అనడం ఎంతవరకు సమంజసం అన్నారు. గ్రామాల్లో దూదేకుల వాళ్లు ఉండేనని, దానికి మతపరమైన అంశాలు జోడించి రాజకీయం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రితో రంజాన్ మీటింగ్ అయిందని, 30 సంవత్సరాల నుండి రంజాన్ పండగకి ముస్లింలకి ఒక గంట ముందు ఇంటికి పంపిస్తారన్నారు. మేము 15వ తేదీ జీవో ఇస్తే ఆంధ్రప్రదేశ్ లో బిజెపి కూటమి అక్కడ మాట్లాడం చేతకాదు ప్రతిదానికి మతం పేరుతో రెచ్చగొడుతున్నారు. కరీంనగర్ వ్యక్తిని కాదని వేరే వాళ్ల కోసం ఓటు బండి సంజయ్ అడుగుతున్నాడని, ప్రతి ఓటర్ ప్రత్యక్షంగా కలిసి ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పడేలా చూడాలన్నారు. అనంతరం పి.విశ్వనాథన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 5 సంవత్సరాలుగా తెలంగాణలో ఉండి తెలుగు నేర్చుకుంటున్నానని, ఈ ఎన్నికలకు గాంధేయవాదనికి గాడ్సే వాదానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు. నరేందర్ రెడ్డినీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి 50 మంది పట్టభద్రులకు ఒక్క ఇంచార్జిగా నియమించాలని, నరేందర్ రెడ్డి ఒక విద్యావంతుతుడని, తను గత 30 సంవత్సరాలగ విద్యాలయాలను నడిపిస్తున్నారన్నారు. వాళ్ళ పాఠశాల కళాశాలలో చదువుకొని ప్రస్తుతం జీవితంలో ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజనరీ ముఖ్యమంత్రి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా 42 శాసనసభ నియోజకవర్గంల లోనీ ఎమ్మెల్యే, ఎంపీలు అందరు కలిసి గట్టుగా పనిచేయాలని, బిఆర్ఎస్ పార్టీ వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థి పెట్టకుండా బీజేపీకి మద్దతు ఇస్తున్నారన్నారు. కేసీఆర్, మోదీ, అమిత్ షా ముగ్గురు ఒకటేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు రౌడీ రాజకీయాల చేయడం రాదని, బీజేపీ వారు రౌడీ రాజకీయాలు, మతం పేరుతో రాజకీయలు చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని, కాంగ్రెస్ పార్టీ గాంధేయ మార్గంలో నడుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ ఎంతో పెద్ద పెద్ద నాయకులు ఉన్నారని, మోడీ, అమిత్ షా దేశాన్ని దోచుకున్నారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు మనకు అత్యంత ప్రతిష్టాత్మకం అని, ప్రతి ఒక్క నాయకుడు విరామం లేకుండా కష్టపడాలనీ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ ఉన్నన్నీ రోజులు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని హితవు పలికారు. 27న జరుగుతున్న ఎన్నికల్లో నరేందర్ రెడ్డి బారీ మెజారిటీతో గెలవబోతున్నారని జోస్యం పలికారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యా సంస్థల ద్వారా విద్యార్థులకు ఎంతో సేవ చేస్తున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిఎస్సీ జరిగిందని, మళ్ళీ గత పదేళ్లుగా డిఎస్సీ వేయలేదన్నారు. మళ్ళీ కాంగ్రెస్ వచ్చాక డిఎస్సీ వేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సోమవారంకరీంనగర్ పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట

**- అన్నప్రసాదం ఏర్పాటు - ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యమైన భక్తులకు ఘన సన్మానం**

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని గత ఐదురోజుల నుండి ప్రత్యేక భజనలు చేస్తూ భక్తులు కిట కిటలాడుతూ ఎంతో ప్రాముఖ్యత కాకతీయులా కాలములో నిర్మించిన పురాతన శివాలయంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ సామాజికవేత్త రిటైర్డ్



సివిల్ ఇంజనీర్ జేరుపోతుల బాలచందర్ జయశ్రీ కుటుంబ సభ్యులు వితరణ చేసిన ధ్వజస్తంభాన్ని వైభవంగా ప్రతిష్టించారు. రిటైర్డ్ టీచర్ చీకోటి రమణయ్య కుమారుడు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ చీకోటి శ్రీనివాస్ దాదాపు 25 వేల రూపాయల విలువచేసే శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను అందజేశారు. బెడిగం రమేష్, శ్రీమూర్తి సమ్మయ్యలు అందజేసిన విగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యులైన వారిని ఆలయ నిర్వాహకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. రాబోయే మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో ఛైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, చికోటి రమణయ్య సత్యవతి, మాజీ ఉప సర్పంచ్ జంగ శ్రీనివాస్ రెడ్డి, పత్తెం రాయమల్లు, తులాయిల కనకయ్య, బాకంపెద్ద అంజయ్య, బాకం చిన్న అంజయ్య, శ్రీమూర్తి సమ్మయ్య, పత్తేం రాజు, రామోజు కృష్ణమాచారి, శ్రీరామోజు రాజ్ కుమార్, గందే సంపత్, మాడిశెట్టి అంజనేయులు, కాపటి రాజయ్య, భద్రయ్య, పత్తెం శ్రీనివాస్, బాకం సంతోష్, బాకం ఆధర్ష్, కేంశంట్టి శంకరయ్య, కక్కెర్ల రాజయ్య గౌడ్, లక్ష్మి, కేంశెట్టి సమ్మయ్య, మేస్త్రి గంగు కుమార్, జెరుపాతుల శీనువాస్, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## కరాటే లో హుమేరాకు గోల్డ్ మెడల్

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్‌లో హుజురాబాద్ పట్టణానికి చెందిన హుమేరా తస్నీమ్ గోల్డ్ మెడల్ సాధించింది. పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్ లో రెండవ తరగతి చదువుతున్న హుమేరా గోల్డ్ మెడల్ సాధించడం పట్ల పాఠశాల హెచ్ఎం గీతా షాజు హుమేరాను అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రాచపల్లి సరిత ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి సమద్, సోమయ్యగారి అశోక్, బైరి చంద్రమౌళి పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి పనులుకు శంకుస్థాపన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో అతి పురాణత మైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం గిరి ప్రదక్షిణ కొరకు ఆలయ చైర్మన్ కర్ర హరిణ్ రెడ్డి, వైస్ చైర్మన్ సంఘ సమ్మయ్య ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ అతి పురాతమైన దేవాలయం అభివృద్ధి కొరకు ముందుకు వస్తున్న ఆలయ కమిటి, దాతలు ఎవరైనా తమకు తోచినంత విధంగా ఆలయ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ ప్రజలు కానీ సహాయం చేసి అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు రాచపల్లి కుమార్, అంబాల కిరణ్, బొడిగె బీరయ్య, సంగ రాజయ్య, ఎల్కపల్లి శ్రీను, కర్ర శ్రీధర్ రెడ్డి, కర్ర కొండా రెడ్డి, సంగే రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ టీం ప్రచారం

**సూర్య ,కొత్తపల్లి**

కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలో విస్తృతంగా ప్రసన్న హరికృష్ణ టీం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలో యువత పెద్ద ఎత్తున ఆయన అభ్యర్థిత్వంపై చర్చించుకుంటారు. నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యలపై పోరాడుతున్న డాక్టర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతు తెలపాలని యువతను ప్రసన్న హరికృష్ణ టీం కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 27 న జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఫాసిస్టు బిజెపిని ఓడించాలని అన్నారు. సమగ్ర కుల గణన ద్వారా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషి చేస్తున్న కాంగ్రెస్ కు అండగా వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, నాయకులు మోరె గణేష్, కర్రె సతీష్ యాదవ్, పల్లెర్ల శ్రీనివాస్, సయ్యద్, పర్లపెల్లి శ్రీలత, అనిల్, శ్యాం, తీర్థాల కుమార్, జంపన్న, శ్రీకాంత్, ప్రభాస్, కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తా...

## - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వండి - ఎంఐఎం నేతలను కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ, నగరంలో దారుస్సలాంలో, కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ప్రసన్న హరిక్రిష్ణ కోరారు. ఈసందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలల బలోపేతం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానని స్పెషల్ ఉర్దూ డిఎస్సీ నిర్వహించేందుకు శాసనమండలిలో ప్రభుత్వంతో పోరాడుతానని ఉర్దూ మీడియం



విభాగంలో ఎస్సీ ఎస్టీ పోస్టులను డి రిసర్వ్ చేసేందుకు ముస్లిం ఎమ్మెల్యేలతో కలిసి గల మెత్తుతానని సూత్రప్రాయంగా తెలిపారు. ఉర్దూ మీడియం విభాగంలో చదివిన పట్టభద్రుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఈనాలుగు జిల్లాల్లో అర్బన్ ఏరియాల్లో ఎంఐఎం పార్టీ బలంగా ఉందని, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు మైనార్టీ గ్రాడ్యుయేట్లు తనకు మెజార్టీగా అండగా ఉంటారని, మైనార్టీ వర్గం నుంచి ఉన్న తనకు ఎంఐఎం పార్టీ మద్దతు ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను డబ్బున్న ధనికుడిని కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మద్దతుతో వారి అభ్యున్నతి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని బడుగు బలహీన వర్గాలు నాకు ఓటేస్తారని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు అంశం తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ చేతిలో ఉందని, తమ అధినేత దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి, ఆయన ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వమంటే వారికి మద్దతు ప్రకటిస్తామని గులాం అహ్మద్ హుస్సేన్, హరికృష్ణ కు చెప్పారు.

# ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్ పట్ల తీవ్ర వ్యతిరేకత

## - బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక చర్యల మూలంగా ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర వ్యతిరేకత ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కి దేశంలోనే కాకుండా, తెలంగాణ ప్రజల్లో కూడా బలమైన ఆదరణ లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజల ఆదరణతో ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 41 శాతం ఓటు షేర్ సాధించే అవకాశం ఉందని ప్రముఖ సర్వే ఏజెన్సీల రిపోర్ట్ విడుదల చేసిందని అన్నారు. బిఆర్ఎస్ పూర్తిగా



పట్టభద్రుల విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే నేడు పోటీ చేయలేని పరిస్థితికి వచ్చిందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనతి కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత మూట గట్టుకుందన్నారు. నిరుద్యోగ భృతి నెలకు రూ. 4000 అందిస్తామని నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. పట్టభద్రులు, టీచర్స్ ఈ ఎన్నికల్లో బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోర పరాభవం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి, బంగారు రాజేంద్ర ప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, బూత్ ఇంచార్జీలు ముప్పు మహేష్, చిదురాల శ్రీనివాస్, రావుల వేణు, తిప్పబత్తిని రాజు, అంకతి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి

## - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 24న కరీంనగర్ లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంబంధించిన ముఖ్యమైన ఎన్నిక అని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చేపిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని, ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా డెబ్బై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని, దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికలో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తిపై హత్యాయత్నం

## - ప్రేమ వివాహం చేసుకున్నాడని అబ్బాయి అన్న పైన అమ్మాయి బంధువుల దాడి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ గేట్ ముందు ఆదివారం మధ్యాహ్నం వ్యక్తిపై దాడికి దిగి హత్యాయత్నానికి పాలుపడ్డారు. గత వారం రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన హరీష్ తన ఇంటి ఎదురుగా ఉన్న మేజర్ అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. దీంతో ఇరువర్గాల కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి పరిస్థితి వివరించగా పోలీసులు ఇరు కుటుంబ సభ్యుల మధ్య సయోధ్య కుదురుచే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోగా హరీష్ సోదరుడు మహేష్ పైన అమ్మాయి తరపు బంధువులు ఇనుప వస్తువుతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దీ%శీ%తో మహేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రేమ వివాహం చేసుకున్న జంటను పోలీసులు భద్రత కల్పిస్తూ పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. మహేష్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వివాహ వేడుకల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండలంలో శాఖపూర్ గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని సత్యంగౌడ్ -పుష్ప దంపతుల కనిష్ఠ పుత్రిక సింధు -ప్రవీణ్ గౌడ్ వివాహం కిషన్ రావు పేట శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహాస్వామి ఆలయ ప్రాంగణంలోని పంక్షన్ హాల్ లో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై నూతన వధు వరులను ఆశీర్వాదించారు. అయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చల్లూరి రామచంద్రం గౌడ్, ప్రధానకార్యదర్శి జూపాక కుమార్, గంధ్ర విష్ణువర్ధన్ రావు, రంగు తిరుపతి, మూగల సత్యం,మాజీ సర్పంచ్ బాలసాని రవి గౌడ్, కొత్త హరీష్, కల్లు నారాయణ, తరాల చంద్రయ్య, గౌరు తిరుపతి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న తెలంగాణ గిరిజనుల సంక్షేమ డిగ్రీ కళాశాల, మైనారిటీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రవేశ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరీక్షా నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధికారులు లావణ్య, స్వాతి, మహేష్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా "ఫస్ట్ క్రై ఇంటెల్లిటాట్స్" ప్లే స్కూల్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**01 సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జ్యోతి నగర్ లో కేంద్రమంత్రి బండి సంజయ్ చేతిలో మీదుగా ఆదివారం ఫిబ్రవరి 23 వ తేదీన జ్యోతి ప్రజ్వలన చేసి ,రిబ్బన్ కట్టింగ్ తో ఫస్ట్ క్రై స్కూల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్లే స్కూల్ లోని టీచింగ్ మెథడ్ ను,ఎడ్యుకేషన్ మెటీరియల్ ఎడ్యుకేషన్ విధానము, ప్లే ఐటమ్స్ ను, ప్లే స్కూల్ సౌకర్యాలను పర్యవేక్షించి ప్లే స్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమమునకు మాజి తాజా 57వ డివిజన్ కార్పొరేటర్ బండ సుమ రమణారెడ్డి ,మాజి 58 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ,పాఠశాల చైర్మన్ మోత్కూరి ఆకాష్, డైరెక్టర్ మోత్కూరి రజినీకాంత్ వివిధ ప్రముఖులు,నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హిందూ - ముస్లిం భాయి భాయి అనే పదానికి అర్థంగా నిలిచిన చల్లూరు గ్రామ ప్రజలు

**సూర్య, వీణవంక:**

జాతి, మతం లేకుండా సర్వమత సమ్మేళనం అనేది మన జాతికి ఎంతో ఉపయోగకరం. సర్వమత సమ్మేళనం అనగా ఎక్కడో కాదు మన వీణవంక మండలం చల్లూరు గ్రామం యందు ఒక మసీదు ఓపెనింగ్ లో హిందూ పూజారి ని పిలవడం విశేషం. కుల, మత భేదం లేకుండా ఒక హిందూ పూజారిని మసీదు ప్రారంభించడానికి పిలవడం మన మండలానికి ఎంతో సంతోషకరమైన విషయం. ఈ కార్యక్రమంలో భాగంగా మసీదు కమిటీ ప్రెసిడెంట్ ఖమ్రుద్దీన్, ఆయుబ్ షరీఫ్, మొహసిన్ రఫీ, మథిన్నిస్సార్, వీణవంక మండల యువజన ఉపాధ్యక్షుడు, మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ సోహెల్ ల ఆధ్వర్యంలో మసీదు ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి రాజు మాట్లాడుతూ.... ముస్లిం సోదరులు కరీంనగర్ శాస్త్రి రోడ్ యందు చేసే కార్యక్రమాలలో నాతో పాటు పాల్గొంటూ శనివారం అంగడి రోజు అన్నదానాన్ని కూడా ముస్లిం సోదరులు కార్యక్రమంలో పాల్గొంటాం అని తెలిపారు. ఈ డిజిటల్ యుగంలో ఎన్నో మార్పులు, చేర్పులు ఏదో విధంగా జరగని విషయాలు, కల్పితాలు చేసి మన యందు మనస్పర్థలు చేపడతారు కానీ నాకు మొదటి నుంచి పరిచయస్తుల ప్రతి కార్యక్రమంలో పాల్గొంటానని, వీరు కూడా మేం చేసే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కరీంనగర్ బిజెపి నగర కార్యదర్శి హరి కుమార్ గౌడ్, చల్లూరు పూజారి రాజు లు పాల్గొన్నారు.



# అక్షరమే ప్రసన్న హరికృష్ణ ఆయుధం

## - ప్రసన్న హరికృష్ణ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అక్షరమే ఆయుధంగా అక్షర సేద్యం చేస్తున్న వ్యక్తిగా మీ ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలిచి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. ఆదివారం రాత్రి కరీంనగర్‌లోని జ్యోతిరావు పూలే మైదనాంలో పట్టభద్రల సింహగర్జన పేరున సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ సమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలన్నారు. ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడని, సమాజం పట్ల, పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి అని వెల్లడించారు. పట్టభద్రుల సమస్యలపై ఎవరికి అవగాహన ఉందో, ఎవరికి స్పష్టత ఉందో అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయండని ఆయన కోరారు. మీరందరు గ్రాడ్యుయేట్స్ మీకు మీ సమస్యలు ఏమిటో తెలుసు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. గత 19 సంవత్సరాల అసిస్టేంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రులకు సరైన న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల బరిలో నిలిచి మీ ముందుకు వచ్చాను. నిరుద్యోగుల సమస్యల పై స్పష్టత,అవగాహన ఉన్న వ్యక్తిగా, పది లక్షల స్టూడెంట్స్‌తో అనుబంధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాడానికి కృషి చేసేన వ్యక్తిగా తనకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తొలి సారిగా ముఖ్యమంత్రి ప్రచారానికి రావడాన్ని ఆయన ఏద్దేవ చేసారు. విద్యారంగాన్ని కార్పోరేటర్ వ్యక్తుల చేతుల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖకు మంత్రి కూడ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. విద్యావ్యవస్థలు బాగుపడాలంటే ప్రతి వ్యక్తిలో అ తపన



ఉండాలి. ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి తమ ఆస్తులు కాపాడుకుంటు విద్యారంగాన్ని వ్యాపార రంగంగా, ఆదాయ వనరులుగా మార్చుకుంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పట్టభద్రులైన మీ అందరికి వాస్తవాలు తెలుసు, నిజాలను గ్రహించాలన్నారు. నిరుద్యోగుల, ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలను ప్రశ్నిస్తు, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటా ఇస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. ప్రసన్న హరికృష్ణ ఇచ్చిన మాటా మరిచే వ్యక్తి కాదని, మీ బిడ్డ మాట తప్పే వ్యక్తి అంతకంటే కాదని. మీలో ఒక్కడిగా, మీ అన్నగా, తమ్ముడిగా, మీ వాడిగా ఆదరించి ఆశీర్వదించమని కోరారు. . మీ సమస్యల పరిష్కారంలో అవకాశం కల్పించమని విజ్ఞప్తి చేసారు. ఈ సింహ గర్జనలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవి, నాయకులు విక్రమ్, విఠల్ తదితరులు పాల్గోన్నారు.



## ప్రసన్న హరికృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

### - విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు విద్యార్థి సేన ఆధ్వర్యంలో అదిలా బాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున విస్తరంగా ప్రచారం విద్యావేత్త, మేధావి, సమాజం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి కార్పొరేట్ మరియు కామన్ మ్యాన్ కి జరుగుతున్న పోరాటంలో పట్టభ్ర దులు అందరు ఏకమై నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి తన 19 సంవ త్సరాల సర్వీస్ ను వదులుకొని తెలంగాణ సమాజం కోసం యువత కోసం ముందుకు వస్తున్నటువంటి డాక్టర్ ప్రసన్న హరి కృష్ణ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సతీష్, వంశీ, రాజు, రాహుల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి లో ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్షలు.

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఉమ్మడి గురుకులాల ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ప్రిన్సిపాల్ గాంధీ, సావిత్రి , నాగేశ్వర్ రావు తెలిపారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదర్శ పాఠశాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో మొత్తం 11 61 మందికి 30 గైర్హాజరు అయినట్లు తెలిపారు ఈ ప్రవేశ పరీక్షకు ఆయా పాఠశాలలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి కల్లు దుకాణాల్లో విస్తృత తనిఖీలు ఎక్సైజ్ఎస్సై విక్రమ్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గత సోమవారం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు కల్తీ కళ్ళు విచ్చలవిడిగా విక్రయిస్తున్న సందర్భంగా వచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం రోజు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని దేవునిపల్లి ప్రాంతంలో ఉన్న ఐదు దుకాణాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు అందులో భాగంగా శాంపిల్స్ తీసుకున్నారు. ప్రాథమిక తనిఖీల్లో భాగంగా ఎటువంటి మత్తు పదార్థాలు కలవలేదని అయినా అయినప్పటికీ సేకరించిన నమూనాలను నిజాంబాద్ జిల్లాలోని ల్యాబ్ కు పంపడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ విక్రమ్ కుమార్ తో పాటు కానిస్టేబుళ్లు మైసరాజు దేవకుమార్ శ్రీ రాధా రామ మోయిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు అనంతరం విక్రమ్ కుమార్ మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లా ల్యాబ్ నుంచి వచ్చిన రిపోర్టుల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అశోక్ కుమార్ కు సిపిఎం మద్దతు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై అశోక్ కుమార్ గారికి సిపిఎం మద్దతు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికల్లో టీచర్ గా పనిచేసి రిటైర్మెంట్ అయిన నిరాడంబరంగా జీవిస్తున్న వై అశోక్ కుమార్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మిగతా ఇద్దరు అభ్యర్థులు కూడా ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి మరొకరు ప్రవేట్ విద్యాసంస్థల అధిపతి వీరు వీరి ప్రయోజనాల కోసం వ్యాపారాల కోసం వస్తున్నారు తప్ప ప్రభుత్వ విద్యా విధానం పకడ్బందీగా అమలు కోసం ఉద్యమించేందుకు కాదన్నారు కాబట్టి నిజాయితీగా ఉండే అశోక్ కుమార్ గారిని గెలిపిస్తే ఓటు వేసిన మనకు విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మూతి రామ్ నాయక్ కొత్త నరసింహులు పాల్గొన్నారు.

## దేవాలయంకు మొక్కలను ఉచితంగా అందించిన రత్నాకర్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తాండ్రియాల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంనకు అదే గ్రామానికి చెందిన జూపాక రత్నాకర్ 12 రకాల వివిధ చెట్ల,పూల మొక్కలను ఆదివారం ఆలయ నిర్వాహకులకు అందించారు. దేవాలయ ఆవరణ చుట్టు భక్తుల ఆహ్లాదం కోసం ఈ మొక్కలను రూ: 40 వేలు వెచ్చించి నాటాలని సంకల్పించున్నానని మొక్కల ధాత అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గడిల గంగా ప్రసాద్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దేశవేని గంగాధర్, ఆలయ అర్చకులు వడగనంది పీఠాధిపతి సీతారామ చార్య,గ్రామస్తులు జక్కని ప్రసాద్, బాల్క సంజీవ్ తదితరులు ఉన్నారు.

## కమాన్ పూర్‌లో జ్ఞానమాల కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు అంబటి కనకయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వ హించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి మరియు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్ఞానమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా మహ నీయుల జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జ్యోతిరావు పూలే భారతీ యులను అజ్ఞానం అనే చీకటి నుండి విజ్ఞానం అనే వెలుతురులోకి తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస నివే దిక కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు పోనగంటి రాయనర్సు, సహాయ కార్యదర్శి దాసరి రామచంద్ర, మట్ట నరసయ్య, మట్ట రాజయ్య, తోట రాజ్ కుమార్, జంగిపల్లి చిన శ్రీనివాస్ ,చినరాయుడు, దాసరి శంకర్, గన్నెవరపు రాయమల్లు, ఆరెల్లి పేరయ్య, కొమ్ము సమ్మయ్య, సుంకిత సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ప్రశంస పత్రాలు అందజేత

**సూర్య మంథని**




తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశానుసారం మంథని మండలంలోని రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఉద్యమకారు లకు తెలంగాణ రాష్ట్ర చరిత్ర పుస్తకం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యమ ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, రాష్ట్ర మహిళా నాయకురాలు అక్కపాక లక్ష్మి, మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, నాయకులు మంథని సంపత్, కుడుదుల లక్ష్మి నారాయణ, రొడ్డ లింగయ్య, ముస్కె ఈశ్వరి, జీముడా కొండన్న, కండేలా సమ్మయ్య, తాటి బుచ్చయ్య గౌడ్, మిర్యాల రామ్ రెడ్డి, ముస్కుల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.3 కోట్లు

### - 5.9 కిలోమీటర్ల దూరంతో ...

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆర్జీ-3 డివిజన్ లో నూతన సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో ప్రారంభం కానుంది. 185 ఎకరాలలో రూ.150 కోట్లతో 37 మెగావాట్ల సోలార్ (సౌర విద్యుత్) పవర్ ప్లాంట్ నిర్మించనున్నారు. ఇందులో 17 మెగావాట్లు ఓ సీపీ-1 డంప్ యార్డ్ పై నిర్మిస్తారు. 22 మెగావాట్లు సెంటినరీ కాలనీ రామాలయం వెనుకవైపు, జేఎన్టీయూ కళాశాల, ఇతర ప్రాంతాల్లో వృధా స్థలాలను గుర్తించరు. వృధా స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు సందర్భంగా ప్రహరీ గోడ నిర్మించాలని నిర్ణయించారు. 5.9 కిలోమీటర్ల దూరంతో ప్రహరీ గోడ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. ఈ గోడ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు కేటాయించామని జీఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. సివిల్ డీజీఎం బీ. రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ప్రహరీ గోడ పనులు కొనసాగు తున్నాయి. ఆరు నెలల్లో ఈ పనులు పూర్తి అవుతాయని వారు తెలిపారు.